జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 14,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10



# జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 13 (ప్రజా జ్యోతి) :**

జిల్లా ప్రజలకు హోలీ పండుగను పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ ఒకచోట చేర్చి హోలీ వేడుక ప్రజలందరి జీవితాల్లో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హోలీ వేడుకల్లో సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయపద్యంగా హోలీ నిర్వహించుకోవాలని తెలిపారు.

# ముందే పసిగట్టి... నార్లు పోశారు.. నీరు వృధాగా వదిలేశారు..



ప్రజాజ్యోతి
05 Jul 2024 - Page 1

- పెద్దచేరువు ఎండిపోయే.. పోలుకమ్మ చెరువు నిండిపోయి..
- వర్షాలు కురిసింది లేదు - రిజర్వాయర్ లో నీళ్లు ఉంచేది లేదు
- ఇద్దరి స్వార్థం కోసం వేల ఎకరాలు ఎండిపోవాల్సిందేనా..?
- దాదాపు 20 రోజులుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రిజర్వాయర్ పట్టిన మత్స్యకారులు
- ఇంత జరిగినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

అధికారులకు ముడుపులు

రైతుల మెడకు ఉరితాడు

- అధికారులకు ముడుపులు - రైతులకు మెడకు ఉరితాడు..
- అనే కథనాలతో హెచ్చరించిన ప్రజాజ్యోతి ప్రతినిధి
- రిజర్వాయర్ ను నీటితో నింపకుండా అడ్డుకుంటున్న డి ఈ
- ఉన్న నీటిని కిందకి వదిలేసిన మత్స్యకారులు
- వెయ్యి ఫీట్లు బోరు వేసినా రాని చుక్కనీరు
- గ్రామాల్లో చక్కర్లు కొడుతున్న బోరు బండ్లు
- ప్రశ్నించిన రైతుల పై కేసులు పెడతానంటు బెదిరిస్తున్న వైనం
- ఇరిగేషన్ డి ఈ రాజు ను విధులనుండి తొలగించాలి..
- ఆరోపిస్తున్న రిజర్వాయర్ ఆయకట్టు రైతులు

**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పంటల సాగునీటి కోసం రిజర్వాయర్ ను సుమారుగా 40 కోట్ల రూపాయల వ్యయంతో 0.25 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మించినప్పటికీ. ఇరిగేషన్ డీ ఈ రాజు వల్ల పంట పొలాలకు నీరందక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా ఆయకట్టు రైతులు. వరంగల్ జిల్లాలోని డీ బీ ఎం 48 ఓ టి పాయింట్ నుండి రిజర్వాయర్ కు నీటిని అందించకుండా డీ ఈ అడ్డుకుంటున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఎస్సారెస్పీ నుండి వచ్చే నీటిని రిజర్వాయర్ (పెద్ద చెరువుకు) ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటిని అందించకుండా 4 %=% కు, 2%=, 1ా% ద్వారా ఇతర గ్రామాలకు నీరు అందించడం సరికాదని అడగగా ,అడిగిన వారిని,రైతుల పట్ల డి ఈ దురుసుగా ప్రవర్తిస్తూ కేసులను పెట్టాల్సి వస్తుందని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ముడుపుల ముట్టడంతో రిజర్వాయర్లో నీటిని నిల్వ చేయడం వల్ల ఆయకట్టు పంట పొలాలు ఉప్పెనకు గురై భూసారం తగ్గుతుందని పొంతన లేని సమాధానాలు డీ ఈ చెప్తున్నాడని. గత ప్రభుత్వంలో పర్యాటకం కోసం నిండుకుండలా ఉన్న రిజర్వాయర్, ప్రస్తుతం పంట పొలాల సాగు కోసం ఎందుకు నింపడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. చేపల వేట దారుల, చెరువు ముందు ఉన్న పంట పొలాల రైతుల నుండి ముడుపులు అందడంతో డి ఈ నీచమైన చర్యల వల్ల ఆయకట్టు రైతులు చేతికి అందిన పంట ఎండిపోయే పరిస్థితికి, భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లు బావులు ఎండిపోతున్నాయని తెలిపారు . తాద్వారా సుమారుగా 500 ఎకరాలు వరి పంట నష్టపోయే ప్రమాదం నెలకొందని. అటువంటి పరిస్థితి వస్తే మాకు చావే శరణ్యమంటూ. ..

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి**

**- ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులను నిర్వర్తించాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ, మార్చి 13 (ప్రజాజ్యోతి) :**

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న ఘనపూర్ (స్టేషన్) లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

వివరాలు 2లో..

# సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి

**- ఏప్రిల్ 25 వరకు పనులు పూర్తి చేయాలి - పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదు**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి బ్యూరో మార్చి 13 (ప్రజాజ్యోతి):** సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం కాళేశ్వరం ఈ ఓ కార్యాలయంలో ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాలు సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 25 వరకు పుష్కరాల అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం తగదని, వేగవంతం చేయాలని ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో సంబంధిత శాఖల సమన్వయం ఎంతో ముఖ్యమని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి నివేదిక అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్ శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం

**– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**భీముడు దేవరపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి :** సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పలు ఆదేశాలు జారీ చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు అన్నారు.

## అరుణాచల క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు.



**పరకాల ,మార్చి 13 (ప్రజాజ్యోతి ) :** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం క్షేత్రంలో అగ్ని లింగ రూపంలో అవతరించిన పరమేశ్వరుడిని గురువారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి –జ్యోతి దంపతులు దర్శించు కొని మొదటగా గిరిప్రదక్షిణ చేసి అనంతరం స్వామివారి ని దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పంచభూత లింగ క్షేత్రలలో ఒకటిగా అరుణాచలం అగ్నిలింగ రూపంలో వెలసిన ఆ పరమేశ్వరుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు . ఆ పరమశివుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**రాయపర్తి, మార్చి 13, ప్రజాజ్యోతి:** ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్, ఎం . ఎస్ . పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం నాటికి 2 వ రోజు కు చేరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు. రాయపర్తి మండలం కేంద్రము లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందికట్ల విజయ్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అ సెంబ్లి సాక్షిగా ఇచ్చినటువంటి హమిలను నిలబెటుకొవలని ఎస్సీ వర్గీకరణ ఏ. బి.సి.డి.లుగా వర్గీకరణ చెసిన తర్వాత నే ఉద్యోగల నియామకాలు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమాల్లో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ కందికట్ల శ్రీనివాస్ ఐత బాబు మాదిగ వశపాక విక్రమ్ చందు వశపాక జెస్విత్ మాదిగ తదితరులు



## ముందే పసికట్టి.... నార్లు పోశారు.... నీరు వృధాగా వదిలేశారు..

**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పంటల సాగునీటి కోసం రిజర్వాయర్ ను సుమారుగా 40 కోట్ల రూపాయల వ్యయంతో 0.25 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మించినప్పటికీ. ఇరిగేషన్ డీ ఈ రాజు వల్ల పంట పొలాలకు నీరందక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా ఆయకట్టు రైతులు. వరంగల్ జిల్లాలోని డీ బీ ఎం 48 ఓ టి పాయింట్ నుండి రిజర్వాయర్ కు నీటిని అందించకుండా డీ ఈ అడ్డుకుంటున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఎస్సారెస్పీ నుండి వచ్చే నీటిని రిజర్వాయర్ (పెద్ద చెరువుకు) ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటిని అందించకుండా 4 %=% కు, 2%=, 1ా% ద్వారా ఇతర గ్రామాలకు నీరు అందించడం సరికాదని అడగగా ,అడిగిన వారిని,రైతుల పట్ల డి ఈ దురుసుగా ప్రవర్తిస్తూ కేసులను పెట్టాల్సి వస్తుందని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ముడుపుల ముట్టడంతో రిజర్వాయర్లో నీటిని నిల్వ చేయడం వల్ల ఆయకట్టు పంట పొలాలు ఉప్పెనకు గురై భూసారం తగ్గుతుందని పొంతన లేని సమాధానాలు డీ ఈ చెప్తున్నాడని. గత ప్రభుత్వంలో పర్యాటకం కోసం నిండుకుండలా ఉన్న రిజర్వాయర్, ప్రస్తుతం పంట పొలాల సాగు కోసం ఎందుకు నింపడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. చేపల వేట దారుల, చెరువు ముందు ఉన్న పంట పొలాల రైతుల నుండి ముడుపులు అందడంతో డి ఈ నీచమైన చర్యల వల్ల ఆయకట్టు రైతులు చేతికి అందిన పంట ఎండిపోయే పరిస్థితికి, భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లు బావులు ఎండిపోతున్నాయని తెలిపారు . తాద్వారా సుమారుగా 500 ఎకరాలు వరి పంట నష్టపోయే ప్రమాదం నెలకొందని. అటువంటి పరిస్థితి వస్తే మాకు చావే శరణ్యమంటూ. తక్షణమే నీటిని విడుదల చేయడంతో పాటు, డీ ఈ ని విధులనుండి తొలగించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు.



**రిజర్వాయర్ లో నీరు ఉంటే ఈ పరిస్థితులు వచ్చేవి కావు**

భూగర్భజలాలు అడుగంటి పొలాలు ఎండిపో తున్నాయి. సాగునీళ్లు అందక బీటలు వారుతున్న పంటలను చూసిన రైతులకు కన్నీళ్లే దిక్కవుతున్నాయి. రిజర్వాయర్లలో ఉన్న నీళ్లను మత్స్యకారుల స్వార్థం కోసం వృధాగా వదిలేశారు. ఎస్సారెస్పీ కెనాల్ నుండి పర్వతగిరి (పెద్దచెరువు) రిజర్వాయర్ లోకి నీరు వదిలితే, రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేస్తే దిగువన ఉన్న దౌలత్ నగర్ చెరువు, కొచ్చేరువు, అవ్వగారి చెరువు, పొలుకమ్మ చెరువు, ఆవకుంటా, కల్లెడ పెద్ద చెరువులు నిండి ఆయా చెరువుల ఆయకట్టు పొలాలు పంటలు పండేవి, రిజర్వాయర్ లోకి నీళ్లు విడుదల చేయకపోవడంతో ఇన్ని చెరువులకు నీళ్లు రాక ఎండిపోయి వరి చేలల్లోకి పశు వులను మేత వదలాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా పర్వతగిరి మండలంతో పాటు చాలాచోట్ల 500 ఫీట్ల వరకు బోర్లు వేసినా నీళ్లు రాని దుస్థితి నెలకొంది. పచ్చగా మారి కోనసీమను తలపించ వలసిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. మళ్లీ ఎన్కటి రోజులే దాపురించాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్ళే వరకు ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరెవరికి ఏ ఏ బాధ్యతలు అప్పగించారో వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది, బ్యారికేడింగ్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, స్టేజ్, పోడియమ్స్, ఫ్లెక్సీ, పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి వసతి, మూత్రశాలలు, మజ్జిగ ప్యాకెట్ లు, ప్రతి కంపార్ట్మెంట్ లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులో ఉంచాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్రపై అసత్యప్రచారాలు చేస్తే ఊరుకోం: బి ఆర్ ఎస్

**శాయంపేట మార్చి 13 ప్రజా జ్యోతి :** మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తే,చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు చేసిన అసత్య ప్రచారాన్ని మాజీ వైస్ ఎంపీపీ లత – లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ బుడ్డ నాయకులు మేము ఏ కార్యక్రమం చేసిన దానికో ప్రెస్ మీట్ పెట్టి, విమర్శించి మాకు మేమే గొప్పోళ్ళమని జబ్బలు చరుచుకోవడం తప్ప మీరు గాని, మీ ఎమ్మెల్యే గాని చేసింది ఏముందన్నారు. మొన్న మేము రైతుల కోసం చేసిన ధర్నా గాని, నిన్న మీరు పెట్టిన ప్రెస్ మీట్ గాని, నేడు మేము చెప్పే సమాధానంగాని ఎందుకు జరుగుతున్నాయి అంటే ఇప్పుడున్న అసమర్థ ఎమ్మెల్యే వల్ల జరుగుతున్నాయి అన్నారు. రైతుల పంట పొలాలకు నీరు ఇవ్వకుండా వారి పంటలకు రక్షణగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం సిగ్గుచేటుగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధర్నా వల్ల ధర్మసాగర్ కు నీరు పంపు చేయకుండా మోటార్లు ఆపించగలిగామన్నారు. కనీసం 15 ఫీట్ల లెవెల్ తగ్గకుండా చలివాగు ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంచాలని, ఇక్కడ రైతులకు త్రాగునీరు, సాగునీరుకు సరిపోయిన తర్వాతే పంపిగ్ చేయాలని ధర్నా చేశామన్నారు. చలివాగు ప్రాజెక్టుకు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ అభివృద్ధికి 10 కోట్ల 21 లక్షలు ఇచ్చింది మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాదా అని గుర్తు చేశారు. ఆ పనులు మీకు కనబడత లేవా , అందులో నుంచి 20 శాతం కమిషన్లు తిని బతుకుతున్నారు, ఆ బతుకు బిక్ష పెట్టింది కూడా రమణరెడ్డి అన్నారు. కెసిఆర్ పంపిణీ చేసిన చేప పిల్లలను ప్రతి సంవత్సరం ప్రాజెక్టులో విడుదల చేసి మత్స్యకారులకు ఆదాయాన్ని సమకూర్చిన మా నాయకున్ని చేపలు అమ్ముకున్నాడు అన్నారు, అమ్ముకున్నది నిరూపించాలి లేదంటే శాయంపేట చౌరస్తాలో ముక్కురాకాలి అని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రైతులకు ఇబ్బంది



లేకుండా పంటలు వేసే ముందే తూము తీసి నీటిని విడుదల చేసేవాడు, అవసరమైతే ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి, ఇక్కడి రైతులకు నీరు సరిపోయిన తర్వాతనే ధర్మసాగర్ కు పంపు చేపించాడు. ఇప్పుడున్న ఎమ్మెల్యే అసలు రైతులను పట్టించుకుంటున్నాడా అసలు ప్రాజెక్టు మొహం కూడా చూడట్లేదు కదా రైతులంటే చిత్తశుద్ధి లేకుండా పోయింది అన్నారు. ఇప్పుడు వచ్చిన అసమర్థ కాంగ్రెస్ పాలన వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయని ఎద్దేవా చేశారు. ఈ విషయాన్ని ఏ రైతును అడిగిన చెప్తాడన్నారు. కెసిఆర్ పాలనలో ఎస్సారెస్పీ కెనాల్ లు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాయి, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకుని పంటలు వేసిన రైతుల పంట పొలాలు రాష్ట్రవ్యాప్తంగా ఎండిపోతున్నాయి. ఇకనైనా మా నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి పై అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులను హెచ్చరించారు. మీకు చేతనైతే రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసి, రైతుబంధు ఇచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి అంటేనే రైతుల పక్షపాతి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మారపల్లి మోహన్, గాదె రాజేందర్, మారపల్లి నందం, అరికిళ్ల ప్రసాద్, గడిపే విజయ్, దూదిపాల తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కరుణ్ బాబు, చంద్రమౌళి, రమేష్, కొమ్ముల శివ, రంగు మహేందర్, అరికిళ్ళ దేవయ్య పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 13 ( ప్రజాజ్యోతి ) :**
వేలేరు మండల మాజీ జడ్పీటిసి చాడ సరితా రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వేలేరు లోని వారి స్వగృహానికి వెళ్లి సరిత రెడ్డి ని పరామర్శించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితారెడ్డి కి అధైర్య పడవద్దని భరోసా కల్పించిన ఎమ్మెల్యే తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికి అయినా సిద్ధంగా ఉంటానని కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహజ రంగులతో పవిత్ర హోలీ జరుపుదాం




**మరిపెడ,మార్చి13(ప్రజాజ్యోతి)**
పవిత్రమైన హోలీ పర్వదినాన్ని సహజరంగులతో,పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి పిలుపునిచ్చారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థులు అందరు ముందస్తు హోలీ సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనార్ధనా చారి మాట్లాడుతు.. సురక్షితమైన ,సహజమైన మరియు పర్యావరణ అనుకూల రంగులను ఉపయోగి ంచడం వలన మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రకృతి లోని ఔషధ గుణాలున్న పువ్వులు ,ఆకులు,సహజ రంగులతో హోలీ ఆడడం ఆరోగ్యకరమని అన్నారు. ఉపాధ్యాయులు శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్,శౌరి,రమేష్ రెడ్డి,లెనిన్, సారయ్య, సురేష్, జహెదా,బాబురావు, అనిత రాజకుమారి,సుధ, మంజుశ్రీ లు పాల్గొన్నారు. 3

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం,మార్చి 13. ప్రజాజ్యోతి**
మండలంలోని సింగారం గ్రామంలో తిర్రి వంశీ బొర్లగూడెం గ్రామంలో అజ్మీరా సువాలి భాయ్, మీనాజీపేట గ్రామంలో పింగళి రవీందర్ రెడ్డి, కొమ్మిడి నరసింహ రెడ్డి లు ఇటీవల మరణించగ వారి చిత్రపటాలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు జక్కు రాకేష్ మండల నాయకులు మార్క రాము బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు. 19

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**వాజేడు, మార్చి, 13(ప్రజాజ్యోతి):**
ఏటూరునాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ, వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ లు సివిల్, సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బందితో కలిసి వాజేడు మండలం లోని మొరుమూరు గ్రామస్థులతో గురువారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామస్తులు ఎవరుకూడా మావోయిస్టులకు సహకరించవద్దని, వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసులకి సమాచారం ఇవ్వాలని, యువత చెడు వ్యసనాలకి అలవాటు పడవద్దని, గంజాయి, గుట్కా, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి మాట్లాడుతూ యువత అతి వేగంగా కాని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ఆడ పిల్లలకి బాల్య వివాహాలు చేయొద్దని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, స్కూల్ డ్రాప్ అవుట్ లు ఉండొద్దని సూచించారు. ప్రస్తుత సమయంలో చాలా మంది సులభంగా డబ్బులు సంపాదించాలని ఆన్ లైన్ మోసాలకు



గురి అవుతున్నారని, కావున ఎవరు కూడా వాటికి గురి కావొద్దని, ఒక వేళ అయినవెంటనే 1930 కి కాల్ చేస్తే మీరు కోల్పోయిన డబ్బులు తిరిగి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొరుమూరులో పశువైద్య శిభిరం



**వాజేడు,మార్చి, 13(ప్రజాజ్యోతి):**
జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో (గోపాలమిత్ర గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరం) వాజేడు పశువైద్యాశాల పరిధిలోగల మొరుమూరు గ్రామంలో పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనిధి పర్యవేక్షణలో గురువారం పశు వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి రైతులు 18 గేదెలను, 13 దూడలను తీసుకురావడంతో గేదెలను పశు వైద్యులు పరీక్ష చేసి అవసరమైన మందులను అందజేశారు. దూడలకు నట్టల నీవారణ మందును త్రాగించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ బీ.కుమారస్వామి, వీఏ అరుణ, గోపాలమిత్రులు కృష్ణ, రాంబాబు, వెంకటేశ్వర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హోలీ పండుగ అవగాహన

**-కృత్రిమ రంగులు వద్దు, సహజ రంగులే ముద్దు**



**మరిపెడ,మార్చి, 13 (ప్రజాజ్యోతి):**
జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బయగాని రామ్మోహన్, అయినాల నవీన్ కుమార్ ల ఆధ్వర్యంలో, మహబూబాబాద్ జిల్లా కమిటీ సహకారంతో సహజ రంగులతో పవిత్ర హోలీ జరుపుదాం,పవిత్రమైన హోలీ పర్వదినాన్ని సహజ రంగులతో జాలీ గా, పర్యావరణహితంగా జరుపుకుందామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సభాధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లంపేట ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పండుగ ప్రత్యేకత ఉన్నదని, ప్రకృతిలో లభించే అటువంటి ఆకులు నీటిలో కలిసి ఔషధాలుగా మనల్ని ఆరోగ్యవంతులుగా చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మంగపతి రావు మాట్లాడుతూ సురక్షితమైన, సహజమైన మరియు పర్యావరణ అనుకూల రంగులను ఉపయోగించడం వలన మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రకృతిలో లభించే నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తాగాలని చెప్పారు. కూల్ డ్రింకులలో అనేక రకాలైన హానికరమైన రసాయన పదార్థాలు ఉంటాయని,వాటిని సేవించరాదని చెప్పారు. ప్రకృతి లోని ఔషధ గుణాలున్న పువ్వులు, ఆకులు, సహజ రంగులతో హోలీ ఆడడం ఆరోగ్యకరమని అన్నారు. తరువాత వ్యాసరచన, ప్రసంగం పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. చివరికి విద్యార్థినీ విద్యార్థులు సహజ రంగులైన మోదుగ పూల రసం, బీట్రూట్ రసం, వివిధ ఆకుల, పూల రసాలతో తయారు చేసిన సహజ రంగులతో హోలీ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో జెవివి మహబూబాబాద్ జిల్లా పర్యావరణ విభాగాధిపతి యాకన్న, మరిపెడ మండల చెకుముకి కన్వీనర్ సుభాన్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సభకు ముదిరాజులు అధిక సంఖ్యలో తరలి రావాలి




**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 13 ( ప్రజాజ్యోతి ):**
ఈనెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 16 న జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ముదిరాజ్ లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య అన్నారు. సీఎం బహిరంగ సభను విజయవం తం చేయాలని కోరుతూ డివిజన్ కేంద్రంలోని ఎంఎల్ఏ కార్యకాయంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ల సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముదిరాజులను అన్ని విధాల ఆదుకుంటున్న నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని అన్నారు. కడియం శ్రీహరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముదిరాజులందరూ బహిరంగ సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా ఛైర్మెన్ నీల రాజు, జిల్లా డైరెక్టర్ బూర్ల శంకర్, శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు, గ్రామ మత్స్య సొసైటీ అధ్య క్షుడు నీల సోమన్న, మాజీ ఎంపీటీసీ చెన్నూరి వెంకటే శ్వర్లు,నీల రాజు,గోనెల అనిల్, గోనెల వెంకన్న, ముప్పిడి రాములు, సాంబరాజు పాల్గొన్నారు. 25

## ఆదర్శ పాఠశాలలో వాటర్ ప్యూరిఫై సమస్య పరిష్కరించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్**



రఘునాథపల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి)

రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది గ్రామ పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాలలో వాటర్ ప్యూరిఫై సమస్యను పరిష్కరించాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్ మాట్లాడుతూ రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో వాటర్ ప్యూరిఫై రిపేరు వచ్చి రెండు సంవత్సరాల కావస్తున్న ఇంతవరకు రిపేరు చేయకుండా కాలయాపన చేస్తున్న అధికారులు తక్షణమే ఈ యొక్క సమస్యను పరిష్కరించి వాటర్ ప్యూరిఫై రిపేరు చేయించి విద్యార్థులకు పరిశుభ్రత కలిగిన త్రాగునీరు అందేలా చూడాలని అన్నారు విద్యార్థులు త్రాగునీరు లేక బోర్ వాటర్ తాగుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పుడు వేసవికాలంలో త్రాగునీరు లేకపోవడం వల్ల విద్యార్థులు గొంతులు ఆరిపోయి చదువుకోవడా నికి తగిన శక్తి లేక అస్వస్థకు గురి అయ్యే అవకాశం ఉందనీ మండిపడ్డారు తక్షణమే సమస్యను పరిష్కరించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు అదేవిధంగా మధ్యాహ్న భోజనం నాణ్యత గల భోజనం అందించాలని అన్నారు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నామమాత్రంగా పెడితే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు విద్యార్థులకి నాణ్యత గల భోజనం మెనూ ప్రకారం అందించాలని అన్నారు అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలను సందర్శించి నెలకొన్న సమస్యలను మరియు హాస్టల్ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు లేనియెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాసకర్ల మనిత్ రాజ్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు28

## రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయానికి 20 శాతం నిధులు కేటాయించాలి

**ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి**

**రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా, పంటలకు బోనస్ తక్షణమే అమలు చేయాలి**

**పంటల మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చేయాలి**

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**




నర్సంపేట, మార్చి14, ప్రజాజ్యోతి

సమాజ మనుగడలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పాలకులు బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతుల వ్యవసాయంపై పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేట్ అయి దోచుకుంటున్న పండిన పంటలకు సరైన ధరరాక తెచ్చిన అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతుల గోస ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేటతెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న సన్నకారు రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టివేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోనే లభిస్తున్న పాలకులు మాత్రం ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 20% బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ, రైతులందరికీ రైతు భరోసా, పత్తి మిర్చి వరి మొక్కజొన్నలకు క్వింటాకు వెయ్యి రూపాయల తగ్గకుండా బోనస్, 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 5000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా నాయకులు నాగెల్లి కొంరయ్య ఐతం నాగేష్ సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం గోనె రాంచందర్ బుడిమె సురేందర్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన చిట్యాల పోలీస్




**చిట్యాల (ప్రజా జ్యోతి) మార్చి 13,** మండలం లోని రాంనగర్ కు చెందిన గుర్రం శుశృత్ సంక్రాంతి సెలవులకు ఆర్టీసీ బస్ లో వస్తున్న క్రమం లో తన మొబైల్ పోగొట్టుకోగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చాడు. గురువారం పోలీసులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి సుశృత్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ సమ్మిరెడ్డి, కానిస్టేబుల్ లాల్ సింగ్ లు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం



గార్ల,మార్చి 13 (ప్రజా జ్యోతి)

గార్ల మండలం పెద్ద కృష్ణాపురం గ్రామానికి చెందిన చెరుకుపల్లి లక్ష్మయ్య బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ జరిగి అనారోగ్యం తో ఖమ్మంలోని ఓ ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు .గార్లకు చెందిన గణేశ్ యువసేన సేవ నిధి నుంచి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని లక్ష్మయ్య కుమార్తెకు అందజేశారు. గణేష్ యువసేన స్వచ్ఛంద సేవా నిధి పరోపకార ఉద్యమం ప్రతి నెల 100 రూపాయలు ఇవ్వడం ద్వారా చాలా మంది కి మనం సహాయం అందించగలము అన్న ఆ సంస్థ సభ్యులు అన్నారు. చెరుకుపల్లి లక్ష్మయ్య వృత్తిరీత్యా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు. దయనీయ స్థితిలో ఉన్న వారికి గణేష్ యువసేన స్వంచ్చద సేవా నిధి నుండి 10వేల రూపాయల అర్థిక సహాయం పెద్దకిష్టాపురం కు చెందిన భుక్యా రామ్ కూమార్ ద్వారా లక్ష్మయ్య కుమార్తెకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ యువసేన సభ్యుడు కట్టా రమేష్ మాట్లాడుతూ కలసి కట్టు గా ఉంటే కొండంత ఆపద వచ్చినా దానిని మనం ఎదురుకోవచ్చు అన్నారు. అలాగే ఈ పరోపకార ఉద్యమంలో అందరూ భాగస్వామ్యం కావాలని ప్రతి నెల కేవలం 100 రూపాయలు సొసైటీ హెల్ప్ ఫండ్ క్రింద గణేష్ యువసేన స్వంచ్చద సేవా నిధికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంగి ప్రవీణ్, కట్టా రమేష్,కుసుకుంట్ల ఉపేందర్ రెడ్డి,జిల్లా నాగరాజు,తాళ్ళపల్లి రోహిత్ ,నల్లమాస హరీష్ పాల్గొన్నారు.

## టిఎన్జీఓస్ భవనంలో టెస్సా ములుగు జిల్లా ఫోరం ఎన్నిక




**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ఎకనామిక్ స్టాటిస్టికల్ సభార్డినేట్స్ అసోసియేషన్(టెస్సా) ములుగు జిల్లా ఫోరం ఎన్నికలు గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని టిఎన్జీఓస్ భవనంలో నిర్వహించడం జరిగింది. ఫోరం అధ్యక్షుడిగా ఉల్లోజు లక్ష్మీనారాయణ,కార్యదర్శిగా జి.శ్రీనివాస్,కోశాధికారిగా పి.నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ఎన్. వంశీ,ప్రచారకార్యదర్శి గా జి.తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు మాట్లాడుతూ.. కమిటి సభ్యులుగా ఎన్నుకోబడిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సంఘం పటిష్టతకు తోడ్పడాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, సహాధ్యక్షుడు భూక్య లాల్ నాయక్,గోవింద రావు పేట యూనిట్ అధ్యక్షుడు పాయం కిషోర్ కుమార్, రాష్ట్ర టెస్సాఫోరం కార్యవర్గ సభ్యుడు డి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. 23

## ఉప్పరపల్లి సబ్ స్టేషన్ లో కొత్త బ్రేకర్ ఛార్జ్

**-కరెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు**



**వర్ధన్నపేట మార్చి 13 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో గురువారం రోజున ఉప్పరపల్లి సబ్ స్టేషన్ లో కొత్తగా టౌన్ ఫీడర్ బ్రేకర్ చార్జ్ చేయడం జరిగింది. గత కొంతకాలంగా ఉప్పరపల్లి టౌన్ ఫీడర్ ఉప్పరపల్లి అగ్రికల్చర్ ఫీడర్ మీద ఉన్నది. ఉప్పరపల్లి అగ్రికల్చర్ ఎల్సి తీసుకున్నప్పుడు టౌన్ ఫీడర్ కరెంటుకు అంతరాయం కలిగేది. ఉప్పరపల్లి గ్రామంలో కరెంటు ప్రతిసారి పోతుందని గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడేది. ఆ ఇబ్బందుల నుండి అధిగవించడానికి ఒక కొత్త బ్రేకర్ ను గురువారం వరంగల్ ఎస్ సి సూపరిండెంట్ ఇంజనీర్ గౌతంరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి ఈ వరంగల్ రూరల్ బి , బిక్షపతి వర్ధన్నపేట ఏ డి ఈ నటరాజ్ ,వర్ధన్నపేట ఏఈ తరుణ్, సబ్ ఇంజనీర్ శివ, లైన్ ఇన్స్పెక్టర్ హరియాన్, లైన్మెన్ లక్ష్మణ్ ,ఐలయ్య ప్రవీణ్ కుమార్ సుమన్, రమేష్, సునీల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## దాహార్తి తీర్చే చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం తొర్రూరు ఎస్సై ఉపేందర్

తొర్రూరు, మార్చి 13 ( ప్రజా జ్యోతి )

తొర్రూరు డివిజన్ కేంద్రం లో బస్టాండ్ వద్ద సబ్ కంట్రోల్ ముందు శ్రీ వాసవి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను గురువారం స్థానిక ఎస్సై ఉపేందర్ ప్రారంభం చేసారు. అనంతరం వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేసి మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమై రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు ఆలయం తరుపున, చలివేంద్రం ఏర్పాటు చేయడం మజ్జిగ వితరణ కూడా చేయడం అభినందనీయం అన్నారు. వృద్ధులు పిల్లలు వేసవి తాపనికి గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసికోవాలన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వుప్పల నాగేశ్వర్ రావు కోశాధికారి దారం కుమారస్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్, ఆర్య వైష్యాలు వ్యాపారులు బోనగిరి శంకర్, దామెర సరేష్, విశ్వ ప్రసాద్,చీదర వీరన్న, మాశెట్టి రమేష్,నాళ్ల కృష్ణ మూర్తి, చలువాది శ్రీనివాస రావు, వంశీ కృష్ణ, కందగట్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 13 (ప్రజాజ్యోతి):** తొలితరం తెలుగు కవయిత్రి, కుమ్మరి కులస్తురాలు శ్రీ ఆతుకూరి మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను గురువారం నగరంలోని శ్రీ (శాలివాహన) కుమ్మరి డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ రంగశాయిపేట, శంభునిపేట వారి ఆధ్వర్యంలో రంగశాయిపేటలోని సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఆవునూరి రవి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ప్రారంభించారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్ మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన మొల్లమాంబ వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని తేట తెలుగులో సరళమైన పదజాలంతో రచించి మనందరికీ అందించిన గొప్ప మహిళా మూర్తి అని అన్నారు. ఉపాధ్యక్షుడు ఆవునూరి కుమారస్వామి(గడ్డం) మాట్లాడుతూ ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులతో పాటు కోశాదికారులు ఆవునూరి కుమారస్వామి (ఎల్ఐసి), ఆకారపు బిక్షపతి, సలహాదారులు ఆవునూరి దేవేందర్, ఆవునూరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు ఆవునూరి రాజేష్, నాంపల్లి శ్రీను, దామరప్పుల విష్ణు మరియు అధిక సంఖ్యలో సంఘం సభ్యులు, కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు. 42

## ఎస్ ఆర్ కే స్కూల్లో ముందస్తు హెూళీ వేడుకలు




**భీమదేవరపల్లి మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ముందస్తు హెూలీ సంబరాలు మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా ఆనందోత్సవాల నడుమ హెూలీ సంబరాలు గురువారం నిర్వహించారు . విద్యార్థులు ఉపాధ్యాయులు హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు. సప్తవర్ణాల వేడుక హెూలీని చిన్నా పెద్దా తేడాలేకుండా రంగులు చేతపట్టుకొని ఒకరిపై ఒకరు చల్లుకునున్నారు. పాటలు పాడుతూ, ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ జరుపుకు న్నారు. కాగా, కెమికల్ కలర్స్‌కు బదులు సహజ సిద్ధ రంగులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు కవిత, మహేశ్వరి, శృతి, అస్మ, లావణ్య, జి. అశ్విని, ప్రవళిక, రామకృష్ణ, ఏ. అశ్విని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పెట్టివేత




**భీమదేవరపల్లి మార్చ్ 13 ప్రజా జ్యోతి...** అక్రమంగా నిలువంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సాయి బాబు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ములకనూరు పోలీసులు. కొప్పూరు గ్రామము గంగిరెడ్డుల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని బత్తుల రాజయ్య దగ్గర నుంచి 15 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. 48

## మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి




**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో, మార్చి 13 (ప్రజాజ్యోతి):** మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## తాగునీరు, సాగునీరు, నర్సరీల పెంపకం పై సమీక్ష సమావేశం

**- అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి**
**- మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి**
**- నర్సరీలలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలి**
**- ఖాళీ బాగ్స్ ల్లో నారు లేదా విత్తనాలు వేయాలి**
**- నర్సరీలలో మునగ, కరివేపాకు మొక్కలు పెంచాలి**
**- మండల ప్రత్యేకాధికారి నీరజ**



**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల ప్రత్యేకాధికారి నీరజ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో తాగునీరు, సాగునీరు, నర్సరీల పెంపకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి నీరజ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీరు, సాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ,ఇరిగేషన్ ఏ ఈ లను ఆదేశించారు. అన్ని గ్రామాల్లోని నర్సరీ లలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని, ఖాళీ బాగ్స్ ల్లో నారు లేదా విత్తనాలు వేయాలని, అన్ని నర్సరీ లలో మునగ, కరివేపాకు మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు, మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. ఎంపిఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, ఎస్ బి ఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ ఈ, ఇరిగేషన్ ఏ ఈ, అన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ లింగాల జోగారెడ్డి మృతదేహానికి ప్రముఖుల నివాళి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి. చైర్మన్ జంగా. రాఘవరెడ్డి**



**రఘునాథపల్లి, మార్చి 13( ప్రజాజ్యోతి)** రఘునాథ్ పల్లి మండలం నిడిగొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ లింగాల జోగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆయన మృతదేహానికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఆయిల్ పడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం పని చేసిన నాయకుడు లింగాల జోగా రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు ఇమెయిల్ రాజు. మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్. లింగాల విష్ణువర్ధన్ రెడ్డి.. గ్రామ శాఖ అధ్యక్షులు అబ్బాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి. మేకల నరేందర్. గంగిడి నరసింహారెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్, గాదె మహేందర్ రెడ్డి, రంగు రాజు,మండల మాజీ ప్రజాప్రతితులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పార్వతి రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు

**మరిపెడ,మార్చి13 (ప్రజాజ్యోతి)** బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ జన్మ దినం సందర్భముగా మరిపెడ లోని ఇన్చార్జి కార్యాలయం కేక్ కటింగ్ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త పాల్గొని కేక్ కటింగ్ చేసారు. పార్వతి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ క్రీయశీల కార్యకర్తల పేర్లను లబ్ధి దారులు జాబితాలో చేరుస్తున్నారు అని మా దృష్టి లో వచ్చింది అని,ఇలాంటి పరిస్థితి ఉంటే రాబోయే రోజుల్లో సదరు కాంగ్రెస్ పార్టీ లబ్ధి దారులు ఇండ్ల ముందు ప్రెస్ మీట్ లు పెడతాము అని హెచ్చరించారు.లబ్ధి దారుల ను పారదర్శనకముగా గ్రామ కమిటీ ల ఆధ్వర్యం లో గుర్తించాలి అని కోరారు. ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలి అని కోరుతూ రాబోయే రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీ కార్య కర్తల నిబద్ధతతో నిర్మాణం లో భాగస్వామ్యం అవ్వాలి అని పిలుపునిచ్చారు,బహేన్ కుమారి మాయావతి గారి నాయకత్వం లో



జాతీయ సమన్వయ కర్త రామ్ జి గౌతం ,సూచనలతో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల ను పాటిస్తూ డోర్నకల్ లో బహుజన జెండా ఎగురవేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ మోహన్ నాయక్,గుగులోత్,మండల యువకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలి

**-గణపురం ఎస్ఐ రేఖ అశోక్**

**గణపురం మార్చి13 (ప్రజాజ్యోతి)** ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అబద్ధమైన, సహజసిద్ధమైన




రంగులతో హెూలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హెూలీ ని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హెూలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిం చకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హెూలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువుల లో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగాఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హెూలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**శాయంపేట మార్చి 13 ప్రజా జ్యోతి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం జాగృతి నాయకులు పరకాల ప్రభుత్వ హాస్పిటల్లో 20 మంది రక్తదానం చేశారు. సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కవితక్క నిత్యం పేద ప్రజలకు సేవ చేస్తూ ప్రజా క్షేత్రంలో అత్యున్నతమైన పదవులను అధిరోహించాలని మేము మనస్పూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు.తెలంగాణ జాగృతి శాయంపేట మండల అధ్యక్షులు మహమ్మద్ పాషా మరియు యూత్ మండల అధ్యక్షులు మారంపల్లి మోహన్ టిఆర్ఎస్వి నాయకులు కొమ్ముల శివ మాజీ సర్పంచ్ ప్రసాద్ మాజీ ఎంపీటీసీ గడప విజయ్ అబు తిరుపతిరెడ్డి చంద విజేందర్ కోయిల సుమన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు





**పరకాల మార్చి 13 (ప్రజా జ్యోతి )** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక రాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గురువారం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగు లకు పాలు ,పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడు తూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ,నిరుపేద ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షులు గంటా కళావతి, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు అజయ్, నాయకులు మహమ్మద్ పాషా, వైద్యులు బాల కృష్ణ ,సిబ్బంది ,పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్.**

**పరకాల, మార్చి 13 బీ(ప్రజా జ్యోతి )** అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు 11 శాతం కేటాయించి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక పాత మున్సిపాలిటీ కార్యాలయం ముందు గత నాలుగు రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ గురువారం



నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించి చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేంతవరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మహేందర్, రవీందర్ ,రమేష్ ,ఉదయ్ ,రవికుమార్ ,చిరంజీవి ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## 'తురక కాశీ' లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**-టికెఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి**



**ఆత్మకూరు, మార్చి 13 (ప్రజాజ్యోతి):** ముస్లిం తెగలలో అత్యంత వెనుకబడి పేదరికంలో మగ్గుతున్న తురక కాశోళ్ల అభివృద్ధికై ప్రత్యేక నిధి కేటాయించాలని తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ప్రభు త్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ముస్లిం తెగల లోని అత్యంత వెనుకబడిన తెగ తురక కాశోల్లు వీరు బండలు కొట్టడమే చేతి వృత్తి నే నమ్ముకుని లక్షల కుటుంబాలు ఆర్థికంగా, విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక న్యాయం అందకా దుర్భరమైన స్థితిలో జీవనం కొనసాగిస్తు న్నాం. తమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి రానున్న బడ్జెట్ సమావేశా ల్లో ప్రజా ప్రతినిధులు అందరూ చర్చించి తమ అభివృద్ధికై రూ. 1000 కోట్లు ప్రత్యేక నిధి కేటాయించి ఆర్థికపరమైన సాయం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన మాజీ జెడ్పి చైర్మన్ సుధీర్




**భీమదేవరపల్లి మార్చ్ 13 ప్రజా జ్యోతి...** గత నాలుగు రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలకుఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ నిరసన నాలుగవ రోజు కొనసాగుతుంది.ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తామని ఒకవైపు చెప్తూ వర్గీకరణ లేకుండా పరీక్ష ఫలితాలు విడుదల చెయ్యడమంటే మాదిగలను మోసం చెయ్యడమేనని మాజీ జెడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఫలితాల విడుదలను విరమించుకొని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంఆర్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, రేణిగుంట్ల బిక్షపతి, మండల సురేందర్, మాడుగుల అశోక్, చిరంజీవి, శనిగరం సదానందం, ఎదలాపురం సంపత్ తదిరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ అశ్వినిని సన్మానించిన వైద్యసిబ్బంది



**వాజేడు, మార్చి 13, ప్రజాజ్యోతి:** ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రహీల్ సూచన మేరకు పేరూరు పిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ కుర్సం అశ్వినితో కేక్ కట్ చేయించి శాలువతో ఘనంగా సత్కరించి ల్యాబ్ టెక్నీషియన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళికి అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని, వ్యాధికి చికిత్స చేయాలన్న, అది ఏ జబ్బుకు సంబంధించిన వ్యాధి అని నిర్ధారణ కావాలన్నా టెక్నీషియన్ అవసరం ఎంతైనా ఉందని, ఈ వ్యాధుల నిర్ధారణ జరిగే క్రమంలో తనను తాను రక్షించుకుంటూ మానవాళికి వ్యాధి నిర్ధారణ చేస్తున్న ప్రతి ఒక్క ల్యాబ్ టెక్నీషియన్ కు ల్యాబ్ టెక్నీషియన్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సంగీత, ఫార్మసిస్ట్ సతీష్, ఆరోగ్య కార్యకర్త తిరుపతి, స్టాఫ్ నర్స్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అమ్మవారి కళ్యాణం

**- కళ్యాణం అనంతరం దాతల సహకారంతో మహాఅన్నదాన వితరణ**



**నరసింహులపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి 15వ వార్షిక కళ్యాణం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండే ప్రధానార్చకులు బ్రహ్మర్షి మహేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొత్త సురేందర్ రెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి కొత్త వెంకటమ్మ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల సాక్షిగా అమ్మవారు స్వామివార్ల కళ్యాణ ఘట్టం కమనీయంగా సాగింది. భక్తులు విశేషంగా తరలివచ్చి అనంతరం స్వామివారి తాళిబొట్టును భక్తులకు చూపించి కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం దాతలు తొర్రూరు మాజీ సర్పంచ్ శౌంటిరెడ్డి గోపాల్ రెడ్డి, వరలక్మి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. బ్ భక్తులు దాతలతో పాటు మండల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. 40

## మానవత్వం చాటుకున్న నెక్కొండ ఎస్సై మహేందర్

**- పోలీసుల పనితీరు అభినందనీయం**



**నెక్కొండ మార్చి 13 (ప్రజాజ్యోతి)**

నెక్కొండ మండలం బోల్లికొండ గ్రామానికి చెందిన బాలాజీ వ్యవసాయ పనులలో నిమగ్నమై పనులు చేస్తుండగా పాము కాటుకు గురైయారు. పాముకాటుకు ప్రవేటు వాహనంలో మండల కేంద్రమైన నెక్కొండ పట్టణానికి చేరుకోగా సరైన చికిత్స మండల కేంద్రంలో అందుబాటులో లేదని గమనించిన బాధితులు 108 వాహనానికి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా అందుబాటులో మండలానికి సంబంధించిన 108 వాహనం లేదని తెలపగా కంగుతిన్న రు ఇంతలో పోలీసు వాహనంలో అటుగా వస్తున్న ఎస్సై మహేందర్ బాధితులను చూసి విషయం తెలుసుకొని వెంటనే స్పందించి ఎస్సై తమ సిబ్బందితో పోలీస్ వాహనంలో మెరుగైన చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పాము కాటుకు గురైన బాలాజీని తరలించారు. గమనించిన నెక్కొండ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పాలన దినోత్సవం



**పాలకుర్తి మార్చి 13( ప్రజా జ్యోతి)**

మండలంలోని చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించడం జరిగినది. ప్రధానోపాధ్యాయులుగా రాకేష్, ఎంఈఓ గా శేఖర్, డిఇఓగా మనస్విని, ఉపాధ్యాయునిగా సూరజ్, సాత్విక, చందు, లోకేష్, వైష్ణవి, తేజస్విని, ప్రణయ్ తేజ్, ప్రణయ్ కుమార్, కార్తీక్ లు ఉపాధ్యాయులుగా విద్యార్థులు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ నరసయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్ పాల్గొని మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల వద్ద నేర్చుకున్న విద్యార్థులు తోటి విద్యార్థులకు సిలబస్ ను బోధించారని, విద్యార్థుల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీహరి, హేమలత, శశి సుల్తానా, మనోహర్, పాల్గొన్నారు. 37

# విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే దృష్టి లోపాల నుండి కాపాడుకోవచ్చు

**- స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ**





**వరంగల్ బ్యూరో, మార్చి 13 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే దృష్టి లోపాల నుండి కాపాడుకోవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. గురువారం స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశారు. కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద ద్వారా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో 36,368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు ( 92. 36)% నిర్వహించినట్లు తెలిపారు. అందులోనుండి 1024 మంది కంటి దృష్టిలోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపినట్టు తెలిపినారు. స్టేట్ నుండి 333 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు రావడం జరిగినది. అట్టి అద్దాలను నవోదయ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గౌరవ కలెక్టర్ ద్వారా పంపిణీ చేసినట్టు తెలిపినారు. కార్యక్రమము నేటి నుండి జిల్లాలో జిల్లా ఇన్వెజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్లు ప్రతాపగిరి ప్రసాద్, రాజేందర్, నవోదయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## హోళీ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవు**

**- రామప్ప చెరువు సందర్శన నిలిపివేత**

**- వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

హోళీ వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప చెరువు పరిసరాలను ఎస్సై సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడారు. హోళీ పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నేరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని,ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకోక తప్పదని ఎస్సై హెచ్చరించారు.ప్రమాదాల నివారణలో భాగంగా రామప్ప చెరువు సందర్శన రెండు రోజులపాటు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఎలాంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో హోళీ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. వేడుకలను పురస్కరించుకొని మండలం లో గట్టి బందోబస్త్ చర్యలు ఏర్పాటు చేయనునట్టు ఎస్సై పేర్కొన్నారు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. అదేవిదంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో ఈతలు కొట్టెందుకు ప్రజలు వెళ్లొద్దని సూచించారు. ముఖ్యంగా మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రజలు నడుచుకోవాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధి చేయడమే బిజెపి లక్ష్యం

**- మండల పార్టీ అధ్యక్షులు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్**

**ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండలం దామెర మరియు పేంచికలపేట్ గ్రామంలో స్పెషల్ గ్రాండ్స్ లి నిధుల నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ప్రారంభోత్సవం చేసి కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. ప్రతి గ్రామములో సీసీ రోడ్లు మరియు సైడ్ కాలువకు నిర్మించి గ్రామాల అభివృద్ధి చేయడమే బీజేపీ లక్ష్యం అని గ్రామాలు అభి వృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాలలో సమస్యలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి చెందే దిశగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు ఈ నిధుల విడుదలకు తోడ్పడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముష్కే వెంకటేష్ యాదవ్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, మాజీ సర్పంచ్ సామల సురేష్ రెడ్డి, కోడెం రమేష్ ,వంగ రమేష్, సుకినే సుధాకర్ రావు, ఉడుత సూర్యనారాయణ, ఠాగూర్ శ్యాంసింగ్, ఎడ్ల రగోతం రెడ్డి, కొమ్మిడి లచ్చిరెడ్డి, ఆవుల రాజు, బొక్కలపాటి కుమారస్వామి, గొర్రె అ-రవింథ్ ,దాసరి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేద స్కూల్లో హోళీ సంబరాలు



**శాయంపేట మార్చి 13 ప్రజా జ్యోతి:**

మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా హోళీ సంబరాలు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు జాజిరి ఆటలు ఆడి హోలీ సంబరాల్లో రంగురంగుల కలర్లు చల్లుకొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 54

# బూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండలం బూరుగుమల్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకను గురువారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధన కృత్యములు ( టి ఎల్ ఎం– టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, పాఠశాల కమిటీ చైర్మన్ గండి భవాని హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన వారికి శాలువాతో సత్కరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సట్ల కిరణ్ కుమార్ విరాళంగా అందించిన బహుమతులను అకడమిక్ అంశాలలో ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇలాంటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ,విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి సందేశాన్ని ఇచ్చినట్లు అవుతుందని ,గ్రామస్తులకు పాఠశాలపై గౌరవం పెరిగేందుకు దోహదపడుతుందని అన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ ను ఉపాధ్యాయ బృందాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జగదీశ్వరి, సుమన్ కళ్యానీ, మధుసుదన్, చంద్రబాను, రజనీదేవి, రమేష్, దివ్య, రాజు, సంతోష్, ఎమ్మార్సి సిబ్బంది ప్రవీణ్,శిల్ప, జయరాజ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ ఏ. వెంకటరెడ్డి



ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజా జ్యోతి)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఆహార పదార్థాలకు సంబంధించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు అధ్యాపకులతో మాట్లాడారు.



## ఎంజీఎం హైస్కూల్లో ముందస్తు హెూళి సంబురాలు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 13**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ నందు వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఒకరికొకరు ఆపాదించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ హెూళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హెూళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమెనదని, రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హెూళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం తెలియజేశారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. 31

# బోర్ వేస్తుంటే అడ్డుతగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నరైతు



**భీమదేవరపల్లి మార్చ్ 13 ప్రజాజ్యోతి**
.బావిలో నీరు అడుగంటడంతో వరి పంట ఎండిపోగ బోరు వేస్తుంటే ఓ ఎస్ఐ అండతో వారి కుటుంబం అడ్డుకుంటున్నారని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన గుడెల్లి సుదర్శన్ సులోచన దంపతులు మీడియాతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల మేరకు వీరికి గ్రామ శివారులో 201, 204 సర్వే నంబర్లలో సుమారు 30గుంటల వ్యవసాయ భూమి ఉంది. అందులో వరిపంట వేయగా, బావిలో నీరు అడుగంటిపోయింది. పంట ఎండిపోతుండటంతో వేరే మార్గం లేక బోరు వేయాలని నిర్ణయించుకున్నారు. బోరు వేస్తుంటే కొంత దూరంలో భూమి గల ఓ ఎస్ఐ కుటుంబ సభ్యులు అడ్డుకుని దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. గతంలో వీరి బాచి సమీపంలోనే సదరు ఎస్ఐ కుటుంబీకులు మూడు బోర్లు వేసుకున్నారని తెలిపారు. అప్పుడు మేము అభ్యంతం తెలుపలేదని, మేము బోరు వేస్తుంటే ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ అంశంపై మండల తహసీల్దార్ ప్రవీణ్ కుమార్కు, ఎస్సై కి పిర్యాదు చేయగా నేడు రెవెన్యూ సిబ్బందితో వచ్చి విచారణ చేస్తామని చెప్పినట్లు బాధితులు తెలిపారు. మేము బోరు వేసుకోకపోతే చేతికి వచ్చేపంట నష్టపోతామని మాకు ఆత్మహత్య శరణ్యమని దీనికి కారణమైన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని రోధిస్తూ తెలిపారు. 52

## నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు అభినందనలు



**-జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యం**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ,మార్చి 13 బీ(ప్రజా జ్యోతి ) వరంగల్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో గురువారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జిల్లా కలెక్టరుకు స్వాగతం పలికారు. 59

## దాసోజుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాస్యం



**హన్మకొండ జిల్లా ప్రతినిధి ,మార్చి 13 (ప్రజా జ్యోతి )**
భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి (శాసనసభ్యుల కోట) దాసోజు శ్రావణ్ కు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపా రు. హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ తెలంగాణ ప్రజల గొంతుకను శాసనమండలిలో బలంగా వినిపించాలని కోరారు.

## ఇతరులకు ఇబ్బంది కలగకుండా హెూలీ పండుగ వేడుకలు జరుపుకోవాలని




**రఘునాథపల్లి, మార్చి 13 ( ప్రజాజ్యోతి)**
ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా హెూలీ పండుగ వేడుకలను జరుపుకోవాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ. హెూలీ వేడుకల్లో సంప్రదాయ రంగులు వాడాలని పండుగలు సంతోషాన్ని నింపాలి కానీ విషాదాన్ని నింపకూడదు అన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని ఆయన అన్నారు. లోతైన చెరువులలో కుంటాల్లో ఈత కొట్టడానికి వెళ్లవద్దని ఆయన సూచించారు. రూరల్ పరిధిలోని రఘునాథపల్లి. లింగాల ఘనపూర్ . చిల్పూర్ మండలం ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

## నికార్స్ అయినా కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన



పర్వతగిరి, మార్చి 13(ప్రజాజ్యోతి)
రాజకీయ పార్టీల్లో రెండు రకాల కార్యకర్తలు ఉంటారని, (1) ఒకరు పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు అక్కడ ఉండే ఇంచార్జ్ కి నచ్చరట.. ఎందుకంటే వాళ్లు రేపు ఆ నాయకుడు పార్టీ మారాల్సిన పరిస్థితి వస్తే తమ వెంట రారు కాబట్టి..!! వాళ్ళకు పార్టీ అధికారంలోకి వచ్చినా పనులు జరగవు..కానీ పార్టీని వదిలి వెళ్ళరు. అలాగే పార్టీకి సేవ చేస్తూ ఉంటారు... ఎటువంటి ఎదుగు బొదుగు ఉండదు..!! (2)ఇక రెండవ రకం కార్యకర్తలు అక్కడ ఉండే నాయకుడుని నమ్ముకున్న వాళ్లు. వాళ్ళకి పదవులు, పనులు అన్నీ జరుగుతాయి.. ఎందుకంటే వాళ్లు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎటు రావాలి అంటే అటు వాళ్ళతో వస్తారు.. వాళ్ల భజనే చేస్తుంటారు కాబట్టి..!! పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు మాత్రం చివరికి మిగిలేది చేతిలో జెండా మాత్రమేనని, ఇది పర్వతగిరి మండల పరిధిలోని కొందరి కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన. ఇందుకు ఒక ఉదాహరణ తీసుకుంటే గత తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాడు ప్రతిపక్ష పార్టీలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్లు పెట్టిన వ్యక్తులు, పదవీకాలం మొత్తం అనుభవించి, తిన్నగా కాంగ్రెస్ పార్టీలో చేరి మరల పదవిలు ఆశిస్తున్న గుంట నక్కలు ఆ రెండవ కోవాకి చెందుతారు. ఇలాంటి వారిని రాష్ట్ర ఇంచార్జి గుర్తించి మూడవ స్థానానికి నెట్టి వేసిన సందర్భంగా పార్టీనే నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఇలాంటి గుంట నక్కల వారి విషయంలో ప్రస్తుత అధికారంలో ఉన్నపార్టీ నాయకులు ఒక కంట కనిపెట్టి ఉంచాలని, మొదటినుండి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కట్టబెట్టాలని కోరుతున్నారు.

## ఫ్రొబెల్ మోడల్ స్కూల్ లో వినియోగదారుల అవగాహన దినోత్సవ సదస్సు




గణపురం ప్రజాజ్యోతి మార్చి 13
గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారుల అవగాహన చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు. "ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని, ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు వారం రోజుల వరకు నిర్వహించడం జరుగుతోందని,ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని,మనం అవసరం మేరకు మాత్రమే వస్తువులను,పరికరాలను,ఆహార పదార్థాలను,విత్తనాలు,ఎరువులు ,మందులు,పండ్లు,కూరగాయలు తదితర సరుకులను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, అనారోగ్యాన్ని కలిగించే కల్తీ,నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు". ఈ కార్యక్రమంలో ములుగు,భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కృష్ణ ఉపాధ్యాయులు యాదగిరి,రాజు,జగన్ రెడ్డి,రాధిక,కవిత,పావని,సింధూర తదితరులు పాల్గొన్నారు.

# పంతిని డ్యాం వాగు సమస్యపై స్పందించిన జిల్లా యంత్రాంగం

ఐనవోలు మార్చి 13 (ప్రజా జ్యోతి):
హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంతిని గ్రామం లో 323. 322 సర్వే నంబర్లలో గురువారం నాలా కొలతలకు వచ్చిన అధికారులు. పంతిణీ గ్రామంలో వర్షం పడితే చాలు గ్రామమంతా వనికి పోతుంది. పైన ఉన్నగ్రామాల మత్తడి నీళ్లకు వరద తాకిడి ఉప్పనగా మారి ఖమ్మం హైవే దాటనీయకుండా రహదారిపై గోదావరిని తలపించే విధంగా పంతిణీ డ్యామ్ వాగు పొంగి పొర్లడంతో గ్రామంలో ఉన్న ఇండ్ల మీదికి వరద తాకిడి వచ్చే విధంగా గత కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి పొంగి పొర్లుతున్న పంతిని వాగు. బాగు పక్కన ఉన్న వ్యవసాయ భూమి రైతులు వావ్ దగ్గరికి దున్నడంవలన వాగు వెడల్పు మరింత తగ్గి వరద నీరు కాలువలో కమ్ముకొని గ్రామం మీదికి వరద వస్తుందని గ్రామ ప్రజలు అన్నారు. గ్రామంలోని ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చూసి చూడనట్లు వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో మనవి పత్రం ఇవ్వడం ద్వారా సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం ద్వారా. జిల్లా యంత్రాంగం కదిలి అధికారులు సర్వేకు రావడం జరిగింది. వాగు సర్వే చేసి సంబంధిత ఇరిగేషన్ అధికారులు దీని పై దృష్టి సారించి వరద కాలువ వాగును మరికొంత వెడల్పుతో చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఏడి. శ్రీనివాస్ ఏఈ ప్రశాంత్ మండల సర్వేయర్ సూరజ్ ఎమ్మార్వో విక్రమ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ హ్యూమన్ రైట్ నేషనల్ చైర్మన్ తెలంగాణ ఇన్చార్జ్ మరియు సిపిఎం సిపిఐ మరియు ఏఐటీయూసీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

**- సహజసిద్ధ రంగులతో పండుగ జరుపుకోవాలి**

**- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

పర్వతగిరి మార్చి 13 (ప్రజాజ్యోతి)
హోలీ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మరియు నాయకులకు కార్యకర్తలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ హోలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని,



సహజ సిద్ధమైన రంగులతో సంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందం తో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు గారు ఆకాంక్షించారు. హోలీ అనేది జీవితం, ప్రేమ మరియు రంగుల వేడుక. ప్రేమ, దయ మరియు కరుణను వ్యాప్తి చేద్దాం మరియు ఈ ప్రపంచాన్ని మరింత అందమైన మరియు సామరస్యపూర్వక ప్రదేశంగా మారుద్దాం అని అన్నారు. ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే ఏ చర్యలను నివారించి, పండుగను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాకు,వ్యాపార కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా హోలీ వేడుకలను జరుపుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యమకారుడు సాతూరి వెంకన్నను పరామర్శ



**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు**

ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజా జ్యోతి)
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన దళిత,బహుజన,తొలి తరం ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు సాతూరి వెంకన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్, మేకల చేరాలు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం ,సాతురి వెంకన్నను వారి స్వగృహంలో కలిసి 50 కేజీల బియ్యాన్ని అందజేసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్ మాట్లాడుతూ. సాతురి వెంకన్న ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారుడిగా దళిత హక్కులు,సాధికారత కోసం సామాజిక,ఆర్థికంగా వెనుకబడిన మాదిగల కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగల సామాజిక న్యాయం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొంటూనే, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొని అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు.ఆయన చేసిన ఉద్యమాలు భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్,మేకల చేరాలు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,నియోజకవర్గ సెక్రటరీ గొర్రె థామస్, తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర కళాశాలలో ఘనంగా యువజన ఉత్సవాలు

భూపాలపల్లి టౌన్,
ప్రజా జ్యోతి, మార్చి 13

యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడానికి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రాజేందర్ అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వరంగల్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగురి హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ రాజేందర్ మాట్లాడుతూ నేటి యువత రేపటి భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికే యువజన ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొని యువత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ రైటర్స్, యంగ్



ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక జానపద నృత్యం, సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, మరియు టై, బెల్టుల పంపిణీ

## గంధం రియాన్ష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

**కేసముద్రం మార్చి 13 ప్రజా జ్యోతి**

ప్రతినిధి:కేసముద్రం మండలం ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో గంధం రియాన్ష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రులైన గంధం సతీష్ – సమత గార్లు విద్యార్థులకు షూ మరియు టై, బెల్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టినరోజు వేడుక సందర్భంగా విద్యార్థుల సమక్షంలో వేడుకను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల అభివృద్ధి దేశ ప్రగతికి కీలకమని, విద్య ఒక పెట్టుబడి అని తర్వాతి తరానికి, విద్య మన దేశ ప్రగతికి తోడ్పడుతుందని, అలాగే దేశ అభివృద్ధిలో విద్యార్థులందరూ బాగా రాణించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఈ



సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్.ఎం సూర్యనారాయణ గారు మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగించుకొని మంచి క్రమశిక్షణను కలిగి విద్య అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హెచ్.ఎం. నెహ్రూ గారు, టీచర్లు సురేష్, ప్రవీణ్, సరళ దేవిః పాల్గొన్నారు.